నమస్తే తెలంగాణ

సిద్దిపేట

వాతావరణం
గరిష్ఠం 30.3°
కనిష్ఠం 15.2°

శనివారం 6, జనవరి 2018 ntnews.com ntsiddipet.com పేజీలు : 16



(Dwaraka) https://t.me/telugudailynews



దవాఖానలోని లోపలి భాగం

9

- ప్రారంభానికి సిద్ధమైన జనరల్ దవాఖాన
- 300 పడకలు.. రూ. 20 కోట్లతో నిర్మాణం
- అత్యాధునిక హంగులు.. సకల సదుపాయాలు
- 22 విభాగాల ద్వారా వైద్య సేవలు
- త్వరలోనే పూర్తిస్థాయిలో అందుబాటులోకి..

కార్పొరేట్‌ను తలదన్నేలా..!

అత్యాధునిక హంగులు.. సకల సదుపాయాలు.. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వైద్య పరికరాలు.. 24/7 వైద్యులు.. ఇలా కార్పొరేట్‌ను తలదన్నేలా రూపుదిద్దుకుంటున్నాయి సర్కారు దవాఖానలు. వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం సిద్దిపేట మెడికల్ కాలేజీకి అనుబంధంగా చేపట్టిన జనరల్ దవాఖాన ప్రారంభానికి సిద్ధమైంది. రూ. 20 కోట్లతో నిర్మించిన ఈ 300 పడకల దవాఖానను మంత్రి హరీశ్‌రావు రికార్డు స్థాయిలో ఆరు నెలల్లోనే పూర్తి చేశారు. అంతేకాదు వైద్యులు, పరిపాలన విభాగం ఉద్యోగులు, పారా మెడికల్ సిబ్బంది నియామకాలు పూర్తయ్యాయి. 22 విభాగాల ద్వారా సేవలందించనున్న దవాఖానలో ఇప్పటికే ఓపీ సేవలు ప్రారంభమయ్యాయి. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారులు పరిశీలించిన వెంటనే పూర్తి స్థాయిలో సేవలు అందుబాటులోకి రానున్నాయి. వైద్య కళాశాల భవన నిర్మాణాలు జోరందుకోగా.. దవాఖానలోనే కళాశాల విభాగంలో తరగతుల నిర్వహణకు గదులు సిద్ధమయ్యాయి.

- కలెక్టరేట్, నమస్తే తెలంగాణ



నేడు నమస్తే ముగ్గుల పోటీలు

గజ్వేల్ వంద పడకల దవాఖాన ఆవరణలో నిర్వహణ

హాజరు కానున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి

'నమస్తే తెలంగాణ' దినపత్రిక ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. గజ్వేల్ స్థానిక వంద పడకల దవాఖాన (పాత ప్రభుత్వ డిగ్రీ కళాశాల) ఆవరణలో గజ్వేల్ నగరపంచాయతీ చైర్మన్ భాస్కర్ సౌజన్యంతో నిర్వహించనున్న ఈ పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు ముగ్గు రంగులతో సమయంలోపు రావాల్సి ఉంటుంది. విజేతలకు ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ల చేతుల మీదుగా.. ప్రథమ (రూ.5000), ద్వితీయ (రూ.3000) , తృతీయ (రూ.2000) బహుమతులు అందించనున్నారు. 10 మందికి కన్సోలేషన్ బహుమతులు ఉంటాయి.

-గజ్వేల్, నమస్తే తెలంగాణ

18 నుంచి జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు

- పాల్గొననున్న 29 రాష్ట్రాలకు చెందిన 700 మంది క్రీడాకారులు
- పోటీల నిర్వహణకు సర్వం సిద్ధం చేయండి
- క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు రానియొద్దు
- కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి

3



గజ్వేల్‌కు డయాలసిస్ సెంటర్

- ఐదు యూనిట్లతో ఏర్పాటు
- త్వరలోనే అందుబాటులోకి
- సిద్దిపేట మెడికల్ కళాశాల
- రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అడిషనల్ కమిషనర్, డయాలసిస్ స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్

9



సిద్దిపేట ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ సెంటర్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

(Dwaraka) https://t.me/telugudailynews

'స్వచ్ఛ దుబ్బాక'కు సహకరించండి

- స్వచ్ఛ సర్వేక్షన్‌లో పోటీ
- ప్రజా చైతన్యానికి శ్రీకారం
- స్వచ్ఛ ప్రకటన సూచికల ఏర్పాటు
- కమిషనర్ నర్సయ్య

దుబ్బాక టౌన్ : దుబ్బాక నగరపంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు, స్వచ్ఛ దుబ్బాకలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతూ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ప్రజల సౌకర్యార్థం నగర పంచాయతీ సిబ్బంది పలు చోట్ల సూచికలను ఏర్పాటు చేస్తున్నారు.



స్వచ్ఛ సర్వేక్షన్ బృందం సభ్యుల సర్వే దృశ్యం

కొన్ని రోజులుగా పట్టణంలో నగరపంచాయతీ కమిషనర్ జి.నర్సయ్య క్షేత్రస్థాయి పర్యటిస్తూ పారిశుద్య అంశాల్లో అటు నగర పంచాయతీ సిబ్బందికి, ఇటు ప్రజలకు బాధ్యతలు గుర్తెరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయవద్దనే పలు చోట్ల సూచికలతో పాటు ప్రజల సౌకర్యం అందుబాటులో ఉన్న సామూహిక మరుగుదొడ్ల సమాచారం కోసం సూచికలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కమిషనర్ నర్సయ్య మాట్లాడుతూ దుబ్బాక పట్టణంలోని ప్రధాన చౌరస్తాల్లో, రోడ్లపై చెత్త వేస్తే రూ. 500ల జరిమానా, బహిరంగ మలవిసర్జన నిషేధం వంటి హెచ్చరికలతో కూడిన 20 బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరపంచాయతీ జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్–2018కి పోటీపడుతుందని దీనికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని, బహిరంగ మల, మూత్రవిసర్జన చేయకుండా చూడాలని కోరారు. నగరపంచాయతీ వాహనాల్లోనే చెత్త వేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది ప్రజలకు పరిశుభ్రత పై అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షన్ లక్ష్యాలను వివరించామన్నారు. స్వచ్ఛ దుబ్బాక పట్టణం గా మార్చేందుకు ప్రజలు సహకరించాలని, సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు కొత్తగా దుబ్బాక స్వచ్ఛత యాప్‌ను రూపొందించినట్లు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ద్వారా అనేక వ్యాధులను దరి చేరకుండా కాపాడుకోగలుగుతామని కమిషనర్ నర్సయ్య వెల్లడించారు.

ఇదిలా ఉండగా, స్వచ్ఛ సర్వేక్షన్–2018 భాగంగా బృంద సభ్యులు రాజశేఖర్, ప్రశాంత్, వెంకటేశ్‌లు శుక్రవారం సర్వే నిర్వహించారు. మురికికాలువలు, రోడ్లు, తాగునీటి సౌకర్యం, తడి, పొడి చెత్త సేకరణ, వీధి దీపాలు, నీటి సరఫరాపై ప్రజలతో మాట్లాడారు. సేకరించిన సమాచారాన్ని ఉన్నతాధికారులు నివేదిస్తామని బృందం సభ్యులు తెలిపారు.



టో స్టాండ్ వద్ద మరుగుదొడ్ల వివరాలను తెలిపే బోర్డు

నేడు కుటుంబ నియంత్రణ శిబిరం

దుబ్బాక టౌన్ : దుబ్బాక సర్కార్ దవాఖానలో శనివారం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జ్యోతి తెలిపారు. దవాఖానలో ఉదయం 10 గంటల నుంచి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరుగుతాయని, సకాలంలో వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. దుబ్బాకతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జ్యోతి కోరారు.

నేడు దొమ్మాట, సూరంపల్లి గ్రామాల్లో

భూ సేకరణపై గ్రామ సభలు

దౌల్తాబాద్ : మల్లన్నసాగర్ కాల్వల కోసం భూ సేకరణపై శనివారం దొమ్మాట, సూరంపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సిద్ధిపేట అర్డీవో ముత్యంరెడ్డి హాజరకానున్నారని తెలిపారు. రైతులు అందరూ గ్రామసభలకు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మాజీ మంత్రి.. నీ తీరు మార్చుకో



మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ బాపురెడ్డి

మిరుదొడ్డి : పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంటే పథకాల అమలును చూసి ఓర్వలేక ప్రజల్లో తమ ఉనికిని కాపాడుకోవడానికే మాజీ మంత్రి ముత్యంరెడ్డి టీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మిరుదొడ్డి ఏఎంసీ చైర్మన్ నంట బాపురెడ్డి విమర్శించారు. శుక్రవారం మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ గతంలో ముత్యంరెడ్డి నిర్లక్ష్యంగా ఆహంకార దోరణితో వ్యవహరించడం కారణంగానే మండలం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో నీ పార్టీ తరపున ప్రచారం చేసుకో కానీ, టీఆర్ఎస్ ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో ఎంపీటీసీ గొట్టం భైరయ్య, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు సిద్దాల సత్తయ్య, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, బీసీ సెల్ కన్వీనర్ గొట్టం స్వామి, సిరినేని వెంకటయ్య, నేతలు గొల్ల రాములు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం దృశ్యం

దౌల్తాబాద్ : గొడుగుపల్లి గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మంత్రి మల్లేశం అనే వ్యక్తి కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నాడు. అయనకు వారంలో రెండు సార్లు గాంధీ దవాఖానకు వెళ్లి డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తుంది. దీంతో అధికవ్యయం అవుతుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తనయుడు సతీష్‌రెడ్డి శుక్రవారం ఏఎంసీ చైర్మన్ రణం జ్యోతి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ రణం శ్రీనివాస్‌గౌడ్‌తో కలసి మల్లేశం భార్య లక్ష్మికి రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. సిద్దిపేటలో నూతనంగా ఏర్పాటైన డయాలసీస్ దవాఖానకు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. వారితో నాయకులు భూపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అనాజీపూర్ మాజీ సర్పంచ్ రామచంద్రంగౌడ్, శ్రీధర్, అంజి సుజీత్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

కుక్కల దాడిలో పదమూడు గొర్రెలు మృతి



కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలతో బాధితుడు

మిరుదొడ్డి : కుక్కల దాడిలో పదమూడు గొర్రెలు మృతి చెందిన సంఘటన మిరుదొడ్డి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి... గ్రామానికి చెందిన చెత్రి మహంకాళి, చెత్రి కొమురయ్య, జిగిరి దుర్గయ్యలు గురువారం ఉదయం తమ గొర్రె మేకలను మేపుకు రావడానికి చెలుకకు జీవాలను కొట్టుకొని వెళ్లి గడ్డి మేపుకొని సాయంత్రం తిరిగి గ్రామంలోకి చేరి తమ దొడ్లలో జీవాలను తోలారు. శుక్రవారం ఉదయం దొడ్ల వద్దకు వెళ్లే సరికి కుక్కలు దాడి చేసి గొర్రెలను కొరికి చంపి వేశాయి. కుక్కల దాడిలో చెత్రి మహంకాళి చెందిన 7, చెత్రి కొమురయ్య 3, జిగిరి దుర్గయ్య 3 గొర్రెలు మృతి చెందాయని బాధితులు బోరున విలపించారు. 13 జీవాలు మృతి చెందడంతో బాధితులకు సుమారు రూ.40 వేల వరకు ఆస్థి నష్టం వాటిల్లిందని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

గొల్ల కురుమల సభను విజయవంతం చేయాలి



కరపత్రాన్ని విడుదల చేస్తున్న నేతలు

మిరుదొడ్డి : ఈ నెల 25వ తేదీన హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో జరుపతల పెట్టిన గొల్ల కురుమల బహిరంగ సభను గొల్ల కురుమలు వేలసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గొల్ల కరుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేశ్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మిరుదొడ్డిలో గొల్ల కురుమల బహిరంగ సభ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కరుమ యాదవుల రాష్ట్ర యూత్ అధ్యక్షుడు నవాబు గారి భుమయ్య, నేతలు రాములు, మల్లేశం, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

నిధుల మంజూరుపై హర్షం



నిధుల మంజూరు పత్రంతో సంఘం బాధ్యులు

మిరుదొడ్డి : భూంపల్లి గౌడ సంఘం కమ్యూనిటీ భవనానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి రూ.5 లక్షలు మంజూరు చేయడంపై గౌడ సంఘం నాయకులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం భూంపల్లిలో గౌడ సంఘం బాధ్యులు పాపని సంగాగౌడ్, బొమ్మ నారా గౌడ్, బాలశెట్టి రాజాగౌడ్, అబ్బుల బాలాగౌడ్, దొమకొండ యాదాగౌడ్, పాపని యాదగిరి గౌడ్, బొమ్మ రమేష్‌గౌడ్ మాట్లాడారు. గౌడ సంఘం భవనానికి నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు.

ఏఎంసీ చైర్మెన్‌కు మంత్రి హరీశ్‌రావు అభినందనలు



ఏఎంసీ చైర్మెన్ దంపతులకు స్వీట్ తినిపిస్తున్న మంత్రి

రాయపోల్ : దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రణం జ్యోతి శ్రీనివాస్‌గౌడ్ దంపతులు శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దౌల్తాబాద్ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. కాగా చైర్మెన్ రణం జ్యోతి దంపతుల పెళ్లి రోజు శుక్రవారం కావడంతో మంత్రి హరీశ్‌రావు వారికి శుభాకాంక్షలు చెప్పి స్వీట్లను తినిపించారు.

బాధిత మహిళకు బియ్యం అందజేత

దుబ్బాక టౌన్ : దుబ్బాకకు చెందిన ఆలేటి రామవ్వ ఏడాదిగా పక్షవాతంతో మంచాన పడింది. కడు నిరుపేద జీవితం గడుపుతున్న రామవ్వ పరిస్థితిని తెలుసుకున్న దుబ్బాక జడ్పీటీసీ ఏల్పుల గౌతమీమహేష్ 25 కిలోల బియ్యంతో పాటు పండ్లను రామవ్వకు శుక్రవారం అందజేశారు. రామవ్వ దీనస్థితిని ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి దృష్టికి తీసుకపోయి రాష్ట్ర ప్రభుత్వ తరపున ఆర్థికంగా ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బోడ శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు ఇస్తారిగల్ల స్వామి, గజం కల్యాణ్ ఉన్నారు.

పీఈటీల క్యాలెండర్ ఆవిష్కరణ

దుబ్బాక,నమస్తే తెలంగాణ : దుబ్బాక ఎంఈవో కార్యాలయంలో శుక్రవారం పీఈటీఏటీఎస్ క్యాలెండర్‌ను ఎంపీడీవో లక్ష్మణరావు, ఎంఈవో వెంకటయ్య, పీఈటీ సంఘం నాయకులు ఆవిష్కరించారు.



ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో, ఎంఈవోలు

పీఈటీ జ్యోతికి ఘన సన్మానం



జ్యోతిని సన్మానిస్తున్న ఎంపీడీవో

దుబ్బాక,నమస్తే తెలంగాణ : కిలిమంజారోను అధిరోహించిన పీఈటీ జ్యోతిని శుక్రవారం దుబ్బాక ఎంపీడీవో కార్యాలయంలో, లచ్చపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేర్వేరుగా సన్మానించారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎంపీడీవో లక్ష్మన్‌రావు మాట్లాడుతూ ధర్మాజీపేట ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతి కిలిమంజారో పర్వతాన్ని సునాయసంగా అధిరోహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.ఇంద్రాసేనారెడ్డి, లచ్చపేట పాఠశాల హెచ్‌ఎం రవీంద్రకుమార్, ధర్మాజీపేట స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అనిల్‌కుమార్, పీఈటీ సంఘం నాయకులు సౌందర్య, నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయపోల్‌లో కొనసాగుతున్న వైద్యశిబిరం

రాయపోల్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన వైద్యశిబిరం శుక్రవారం కొనసాగింది. ఈ వైద్యశిబిరంలో బీపీ షుగర్, వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు మంజూల, మాదవి, బాగ్య, పూర్ణ, అరుణ శారధ, ఆశవర్కర్లు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

'బాలవికాస' సేవలు ప్రశంసనీయం

- మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన
- బాల వికాస సంస్థకు చేయూతనిద్దాం
- శాసన మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్ : ప్రముఖ సాంఘిక సేవా సంస్థ బాలవికాస చేస్తున్న సేవలు ప్రశంసనీయమని శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేటలోని పత్తి మార్కెట్ యార్డులో బాల వికాస ఆధ్వర్యంలో మహిళా మహాసభ, పిల్లల జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాతూరి మాట్లాడారు.

పేదల సంక్షేమం కోసం బాల వికాస సంస్థ వివిధ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో ప్రజలందరికీ శుద్ధమైన తాగునీరు అందించేందుకు నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలనకు మహిళలను చైతన్యం చేస్తూ అనేక కార్యక్రమాలు చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల సహకారంతో బాల వికాస సంస్థ జిల్లాలో ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తుందని వివరించారు. గ్రామాల్లో మూఢ నమ్మకాలతో వితంతువులను చిన్నచూపు చూస్తున్నారని, ఆ విధానం రూపుమాపేందుకు వితంతువులతో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేయిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో బాలవికాస సంస్థ ప్రధాన కార్యాలయం ఏర్పాటుకు తన నిధుల నుంచి రూ.5 లక్షలు అందిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా దాతలు బాల వికాస సంస్థకు చేయూతనివ్వాలని కోరారు.

జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ బాబు మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు, సంపూర్ణ పారిశుద్ధ్యంపై ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకునేలా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ.. మహిళలు సమిష్టిగా ఉంటూ ఆర్థిక స్వావలంభన సాధించాలన్నారు. బాల వికాస సంస్థ కార్యక్రమాలకు తమవంతు చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. మహిళా సంక్షేమం, పేదరిక నిర్మూలన, అనాథల కోసం బాల వికాస సంస్థ కృషి చే స్తుందన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనకు సహకారం అందిస్తానన్నారు. బాలవికాస సంస్థకు తన సహాయంగా రూ.10 వేలు అందజేశారు. బాల వికాస సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి మాట్లాడుతూ.. బాల వికాస సంస్థ పేదల సంక్షేమానికి నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. సంస్థకు దాతలు సహకరించాలన్నారు.

కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేముల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ఎర్ర యాదయ్య, జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, జడ్పీటీసీ గ్యార వజ్రవ్వ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సోంరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కాసుల ఆదిరెడ్డి, ఓఎస్డీ బాల్‌రాజు, బాల వికాస సంస్థ ప్రతినిధులు లత, శంకర్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


సిద్దిపేటలోని పత్తి మార్కెట్ యార్డులో జరిగిన సభకు హాజరైన మహిళలు

'దీపదూప నైవేద్యం' పథకానికి

జిల్లాలోని ఆలయాల పరిశీలన..

- జిల్లా దేవాదాయశాఖ పరిశీలకుడు శివరాజ్


విలేకరులతో మాట్లాడుతున్న దేవాదాయశాఖ పరిశీలకులు

దుబ్బాక, నమస్తే తెలంగాణ : దీపదూప నైవేద్యం పథకంలో దరఖాస్తు చేసుకున్న దేవాలయాలను పరిశీలిస్తున్నట్లు దేవాదాయశాఖ జిల్లా పరిశీలకుడు శివరాజ్ వెల్లడిం చారు. శుక్రవారం దుబ్బాకలోని రేకులకుంట దేవాలయంతోపాటు ఇతర ఆలయా లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాలో (సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్) దీపదూప నైవేద్యానికి 860 దేవాలయాల నుంచి దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తు చేసుకున్న ఆలయాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. నిబంధనలనుగుణంగా ఉన్న దేవాలయాలను తాము ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఎలాంటి అవతవకలు లేకుండా పారదర్శకంగా పరిశీలన చేస్తు న్నామని పేర్కొన్నారు. దీపదూప నైవేద్యానికి దరఖాస్తు చేసుకున్న దేవాలయాలను ఎంపిక చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ కమిటీలో జేసీ, దేవాదాయశాఖ అధికారి, అర్చక సమాఖ్య సంఘం నుంచి ఇద్దరు సభ్యులు, పెద్ద దేవాలయ అర్చకుడితో ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు జరిగిందన్నారు. జిల్లాల వారీగా ఈ కమిటీ బృందం.. ఆలయలను దీపదూప నైవేద్య పథకానికి ఎంపిక చేస్తారన్నారు. ఆలయాలు కనీసం 15 సంవత్సరాల కిందట నిర్మించబడి, వాటిలో నిత్యం దీపదూపారాధన ఉండలన్నారు. వీటితోపాటు దేవాలయాల ప్రాముఖ్యతను కూడా పరిగణలోకి తీసుకుని ఎంపిక చేస్తామని వివరించారు. కార్యక్రమంలో రేకులకుంట, కూడవెళ్లి దేవాలయాల ఈవోలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస శర్మ, రేకులకుంట ఆలయ చైర్మన్ రామచంద్రం పాల్గొన్నారు.

రేపు పద్మశాలీ సంఘం జిల్లా సమావేశం


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న పద్మశాలీ సంఘం నేతలు

సిద్దిపేట టౌన్ : పద్మశాలీ సంఘం జిల్లా కమిటీ సమావేశం మార్కండేయ ఆలయంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ డా.సతీష్, కో కన్వీనర్ డా.డీఎన్ స్వామి తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మాట్లాడారు. పద్మశాలీ జిల్లా కమిటీ సమావేశాన్ని ఈ నెల 7న మార్కండేయ దేవాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాకు చెందిన 22 మండలాల ప్రతినిధులు, సిద్దిపేట పట్టణ ప్రముఖులు సమావేశానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి పద్మశాలీ సమాజం రాష్ట్ర అధ్యక్షుడు గోశిక యాదగిరి, ఉపాధ్యక్షుడు బూర మల్లేశం హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నేతలు రామచంద్రం, శ్రీశైలం ఉన్నారు.

జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు సిద్ధం కావాలి

- కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి
- హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : ఈ నెల 18 నుంచి 23 వరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో 40వ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో డీఆర్‌వో చంద్రశేఖర్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బాలయ్య, రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలోని 29 రాష్ట్రాలకు చెందిన 700 మంది క్రీడాకారులు సిద్దిపేటకు రానున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. జాతీయ పోటీలకు సిద్దిపేటను అనువైన స్థానంగా గుర్తించడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులతోపాటు క్రీడాభిమానులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పోటీల నిర్వహణ బాధ్యతలను సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఈవో విజయలక్ష్మి, డీఏవో వేణుమాధవ్, బీసీ కార్పొరేషన్ ఈడీ రాంరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చరణ్‌దాస్, సిద్దిపేట ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఏపీవో నర్సింగరావులు చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

సమీక్ష సమావేశంలో రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పవన్, జిల్లా జనరల్ సెక్రటరీ దామెర మల్లేశం, అడ్వయిజర్ కనకయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన అధికారులు, అసోసియేషన్ సభ్యులు

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

- విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి
- డీఆర్‌డీఏ పీడీ ఏగొండ స్వామి

సిద్దిపేట రూరల్ : సావిత్రిబాయి పూలే చేసిన సామాజిక సేవలు చిరస్మరణీయమని డీఆర్‌డీఏ పీడీ ఏగొండ స్వామి కొనియాడారు. మండలంలోని పుల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు.

స్వాతంత్ర్యం రావడానికి 100ఏళ్ల ముందు సావిత్రిబాయి సమాజంలో ఉన్న అంటరానితనం, కులవివక్ష, బాల్యవివహాలు, శిరోముండనం లాంటి మూఢ నమ్మకాలపై పోరాటం చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలకు చదువు నేర్పించడానికి పాఠశాలలు ఏర్పాటు చేసి, భావితరానికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోని విద్యార్థులు ఉన్నతస్థాయిలో స్థిర పడాలన్నారు. తాను చదువుకునే రోజుల్లో చదువుకోవడానిక్లి అరకొర వసతులు ఉండేవని...కానీ, ఇప్పుడు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు విద్యార్థులు కల్పిస్తుందని వివరించారు. అదే విధంగా హరితహారం మొక్కలను సంరక్షిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ స్వామి

స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ.. సావిత్రిబాయి పూలే ఆశయాలను, ఆమె జివిత చరిత్రను వివరించారు. అలాగే, స్వేరోస్ సంస్థ కార్యక్రమాలు తెలిపారు. అనంతరం అయా రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. పీడీ మొదటిసారి సొంత గ్రామమైన పుల్లూరుకు రావడంతో స్థానికులు డీఆర్‌డీఏ పీడీ స్వామిని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజన ఆంజనేయులు, ఎంపీటీసీ సంతోషి, స్వేరోస్ ఉపాధ్యక్షుడు మంద జనార్దన్, విద్యా కమిటీ చైర్మన్ కవిత, హెచ్ఎంలు సత్యనారాయణరెడ్డి, ఏర్పుల ఎల్లయ్య, గ్రామస్తులు కోడూరి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG_10606

KIDNEY STONES
★మూత్రపిండాల్లో రాళ్ళ సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 40 సం|| అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones, Opp: Rly. డిగ్రీ కాలేజ్, తార్నాక. Sec-bad. Ph: 9550336677, 9866007924.
NT-195341

★SS గ్రూప్ కంపెనీలలో పనిచేయుటకు A|| సూపర్‌వైజర్స్, ప్రొడక్షన్ సూ||వైజర్స్, B.Sc. కెమిస్ట్రీ, ITI ట్రేడ్స్, హెల్పర్స్, ప్యాకర్స్ అర్జంటుగా కావలెను. జీ : 13000 - 18000/-. రూం+ మీల్స్ సౌ||. Q : 5th–డిగ్రీ, డై||ఆఫీస్ Ph: 7330266175
NT-195339

AGRI BUSINESS
★SUPPLYING MURRAHA BUFFALOES FROM HARYANA THROUGH ALL AP & T.S. STATES. CONT: 8985414857. VENUE: KACHIGUDA, HYDERABAD.
NT-51408

వెంటనే కావలెను
★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189828

SEX POWER FULL
★ఆదివాసీ ఆయుర్వేద వన మూలిక నవయవ్వన అద్భుత దివ్య ఔషధం రతిసంభోగంలో అతి శక్తికల్గించును, లింగం ధృడంగా వుండును. వీర్యం గట్టిపడి స్థంభించును, వయస్సుపైబడిన వారు సైతం వాడవచ్చును. Ph: 9030102200, 9989274075.
NT-195125

GRAND OPENING
On 7-1-2018
DTCP APPROVED LAYOUT
@ YADADRI
భూమి పూజ ఆఫర్
Per Sqyd 3999/-
Yadadri-Wangapally Main Road
9948087333
9948087444

ఉద్యోగ అవకాశాలు
★కొత్త బ్రాంచ్‌ల పోస్టుల కొరకు 10th to డిగ్రీ, ITI చదివి ఖాళీగా ఉన్న యువకులకు HBCO కంపని నందు పర్మినెంట్‌గా జాబ్స్ కలవు. వయస్సు: 18-28 సం||లోపు గమనిక రూం ఫ్రీ, నో ఫీజు. ఫోన్: 8499084311, 7287969018.
NTZ-185475

JOB'S APPLY NOW
★JSR Group Sun City యాదగిరిగుట్ట WGL హైవేలోని వెంచర్‌లలో ఎగ్జిక్యూటివ్స్ & టీం లీడర్స్ M/F కావలెను. Age 25 above జీతం+ కమీషన్+ఇన్‌సెంటివ్స్. సం|| 8801539999.
NTK-180400

EDUCATION TRAINING
★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986.
NT-197203

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందుతగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NEET MODEL PAPER



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

(Dwaraka) https://t.me/telugudailynews

Continue From Jan 5th

53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high
(R): Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

56) Find the correct match

Column I	Column II
a) Phenotype	i) G. Shull
b) Heterosis	ii) Johansson
c) Heterozygous	iii) Correns
d) Incomplete dominance	iv) Bateson

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When F_1 progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

59) According to Mendelism, which character is showing dominance ?
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

60) Hemophilia is more commonly seen in human males than in human females because
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?
1) Three 2) One 3) Four 4) Two

62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?

Combination	1	2	3	4
Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1

What is dimensional analysis?

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

Long Answer Questions

Continue from Dec 24th **Senior inter**

10) State basic postulates of Bohr's model of Hydrogen atom & hence derive an expression for the radius or orbit and the energy of orbital electron in a hydrogen action.

A) BOHR'S POSTULATES: -

→ Electron can revolve around the nucleus in certain orbits called stationery orbits. And the coulombs force of attraction between electron and positively charged nucleus provides necessary centripetal force $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mY^2}{r}$

→ The angular momentum of the electron is equal to integral multiple of $\frac{h}{2\pi}$ i.e., $mvr = \frac{nh}{2\pi}$, where n – 1, 2, 3, ... principle quantum numbers.

→ Electrons in the stationary orbits have a definite amount of energy which equals to the total energy of the electron in that orbit. So, they revolve without radiating energy

→ Energy is radiated or absorbed when an electron jumps from one stationery orbit to another stationery orbit. This energy is equal to the energy difference between these two orbits and emitted or absorbed as one quantum of radiation of frequency (v) given by planck's equation

$E_2 - E_1 = hv \Rightarrow E_2 - E_1 = hv = \frac{hc}{\lambda}$

This frequency is called Bohr's frequency condition or Bohr's frequency

RADIUS OF BOHR'S ORBIT: When mass of the nucleus is large compared to revolving electron then electron revolues around the nucleus in circular orbit. According to first postulate $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mY^2}{r}$ -------

According to 2nd postulate $mvr = \frac{nh}{2\pi} (OR)\ V = \frac{NH}{2\pi MR}$ ----

After solving equations $r = \frac{n^2h^2}{4\pi^2KZe^2m}$

For nth orbit $r_n = \left[\frac{n^2}{4\pi^2Kme^2}\right]\frac{n^2}{Z}$ -----------

→ For hydrogen atom z = 1, radius of the 1st orbit
$r_1 = 0.529 \times 10^{-10}$ m ≙ 0.53 A^o

This value is called Bohr's radius & orbit is called Bohr's orbit

→ In general radius of nth orbit of a hydrogen like atom is given by $r_n = 0.53 \times \frac{n^2}{Z} A^o$

ENERGY OF ELECTRON IN THE ORBIT: The kinetic energy of electron revolving round the nucleus in nth orbit is given by

$K_n = \frac{1}{2}mv^2 = \frac{2\pi^2K^2e^4m}{n^2} \cdot \frac{Z^2}{n^2}$ ---------- $\therefore K_n \alpha \frac{Z^2}{n^2}$

→ If the reference level is at infinite then electrostatic P.E. is given by $U_n = \frac{-K(Ze)(e)}{r_n} = -Ke^2\left[\frac{4\pi^2KMZe^2}{n^2h^2}\right]$

$\therefore U_n = \frac{-4\pi^2K^2e^2M}{h^2}\left(\frac{Z^2}{n^2}\right)$ ------

Total energy of the $E_n = K_n + U_n = \frac{-2\pi^2K^2mz^2e^4}{n^2n^2}$ in the nth orbit $En = \frac{-2\pi^2K^2e^4m}{n^2}\left(\frac{z^2}{n^2}\right)$ ....

Above equation can be simplified as $En = -13.6\frac{z^2}{n^2}ev$


→ When -13.6 ev in the T.E. of the e- in the ground state of an Hydrogen atom

∴ P.E . : K.E.: T.E = - 2:1:-1.

11) Explain the principle and working of a nuclear reactor with the help of a diagram

A) NUCLEAR REACTOR: - A nuclear reactor is a device in which nuclear fission can be carried out through sustained & a controlled chain reaction. By making use of Uranium as a fuel, the products such as neutrons, Radio isotopes & heat energy are produced.

Construction: A nuclear reactor consists of thick blocks of carbon surrounded by thick absorbing walls of concrete as in fig



→ The other parts of the nuclear reactor are as follows

1) **Nuclear Fuel: -**

The fissionable material used in the reactor is called nuclear fuel. The nuclear fuels used are natural Uranium, enriched uranium platinum U – 233

2) **Moderator:** Moderators are used to slow down the fast moving neutrons those participate in fission process. Heavy water, graphite are used as moderators.

3) **Control Rods: -** Control rods absorb the neutrons and control the chain reaction. Cadmium & boron are used as control rods.

4) **Coolant:** -The heat generated in fuel elements is removed by using suitable coolant to flow around them. The coolants used are water, molten sodium etc.

5) **Protective Shield: -** Nuclear radiations are harmful for human body. To protect from these radiations thick walls of cement, concrete & lead is provided around the reactor. This is called shielding.

Working of Reactor: - Uranium fuel rods are placed in the aluminum cylinders which are separated by some distance. The graphite moderator is placed in between the fuel cylinder. When a few ^{235}U nuclei undergo fission, fast neutrons are liberated. These neutrons pass through graphite moderator, it slows down the fast moving neutrons. These are captured by U^{235} to carry out chain reaction the heat generated is used for heating water & produce steam. This steam is made to rotate turbines and generate electricity

Uses:

i) To generate electric power

ii) To produce nuclear fuel plutonium – 239 & other Radioactive materials

INTER SPECIAL PHYSICS

12) What is radioactivity? State the law of radioactive decay, show that radioactive decay is exponential in nature.

A) Radio – Activity: - It is a nuclear phenomenon in which an unstable nucleus disintegrate spontaneously by emitting α, β, γ rays is called Radio – activity.

Law of Radioactivity Decay: -

The no of nuclei decaying per unit time at any instant is directly proportional to the number of nuclei (N) present at that instant & is independent of the external physical conditions like temperature, pressure, chemical composition etc.

Explanation: -

→ Let N be the number of radioactive atoms present at a time t & N_0 is the initial no of radioactive nuclei

→ Let d_N atoms disintegrates in time dt according to the law of radioactive decay $\frac{dN}{dt} \alpha N \Rightarrow \frac{dN}{dt} = -\lambda N$ ------

Where λ - proportionality constant & is called decay constant (or) disintegration constant

→ -ve sign indicates that as time increased N decreases

$\frac{dN}{N} = -\lambda dt$ I.O.B.S

$Log_e N = -\lambda t + C$, C – constant of integration


At time t = 0, N = N_0

We get $\log_e N_0 = e$

$\log_e N = -\lambda t + \log_e N_0$

$\log_e N - \log_e N_0 = -\lambda t$

$\log_e\left(\frac{N}{N_0}\right) = -\lambda t$ ∴ $N = N_0\, e^{-\lambda t}$



→ Above equation is known as the decay law. It is an exponential law

Very Short Answers

1. PHYSICAL WORLD **Junior inter**

1) What is Physics?

A) i) Physics deals with the study of the basis laws of nature and their manifestation in different phenomena

ii) The basic laws of physics are universal and apply in widely different context and conditions

2) What is discovery of C.V. Raman?

A) Sir C.V. Raman discovered Raman effect scattering of light by molecules is known as Raman effect

3) Which of the following has symmetry

a) Acceleration due to gravity (b) law of gravitation

A) a) Acceleration due to gravity is symmetry

b) Law of gravitation is symmetry

4) What is contribution of S. Chadra Sekhar to Physics?

A) Chadra Sekhar limit structure and evolution of stars i.e. Chadra sekhar limt = 1.4 times of mass of sun

5) What are the fundamental forces in nature?

A) They are four fundamental forces in nature

1) The Gravitational force
2) The Electromagnetic force
3) The strong nuclear force and
4) The weak nuclear force

2. UNITS AND MEASUREMENTS

1) Distinguish between Accuracy and Precision?

A)

Accuracy	Precision
1) The degree of closeness of a measured value to its true value is accuracy	1) The degree of closeness among several measured value is precision
2) It depends on the errors	2) Precision depends on the least count of the measuring instrument

2) What are the different types of errors that can occur in a measurement?

A) Mainly they are three types of errors

1) Systematic errors
2) Random errors 3) Gross erros

3) Distinguish between fundamental units and derived units?

A) Fundamental units: - The units of the fundamental physical quantities are called "Fundamental units".

Ex: - Meter, Kilogram, Second etc

4) Express unified atomic mass unit in Kg?

A) 1 unified atomic mass unit = 1 amu = $\frac{1}{12}$ of the mass of carbon 12 atom. 1 amu = 1.66×10^{-27} Kg.

5) What is dimensional analysis?

A) The analysis in which a physical quantity is represented as mathematical powers of fundamental physical quantities is called the dimensional analysis

Ex: - [Force] = mLT^{-2}

6) The velocity of a body is given by V = At^2 + Bt + C if V and t are expressed in SI, what are the units of A, B and C ?

A) Here V = At^2 + Bt + C according to principle of Homogeneity

[V] = [At^2] = [Bt] = [C]

[V] = [At^2] ⇒ LT^{-1}

LT^{-1} = [A].T^2 ⇒ [A] = LT^{-3}

So, unit of A is ms^{-3} similarly

And [V] = [C] ⇒ [C] = LT^{-1} so unit of C is ms^{-1}

7) State the number of significant figures in the following

a) 6729 b) 0.024 c) 0.08240 d) 6.032 e) 4.57 x 10^8

A) a) 6729 contains four significant figures

b) 0.024 contains only two significant figures

c) 0.08240 contains four significant figures

d) 6.032 contains four significant figures

e) 4.57 x 10^8 contains three significant figures

8) How can systematic errors be minimized or eliminated?

A) By improving experimental techniques, selecting better instruments

9) The error in measurement of radius of a sphere is 1% What is the error in the measurement of volume?

A) Given

Volume of sphere

(v) = $\frac{4}{3}\pi r^3$ i.e $v \propto r^3$

$\Rightarrow \frac{\Delta v}{v} = 3\left(\frac{\Delta r}{r}\right)$

$\therefore \frac{\Delta v}{v} \times 100 = 3\left(\frac{\Delta r}{r} \times 100\right)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3(1\%)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3\%$

10) The parentage error in the mass and speed are 2% and 3% respectively. What is the maximum error in kinetic energy calculate using these quantities.

A) Given:-

$\frac{\Delta m}{m} \times 100 = 2\%$

$\frac{\Delta v}{v} \times 100 = 3\%$

But K.E = $\frac{1}{2}mv^2$

i.e, K.E $\alpha\ mv^2$

$\Rightarrow \frac{\Delta KE}{KE} \times 100$

$\Rightarrow \frac{\Delta m}{m} \times 100 + 2\frac{\Delta v}{v} \times 100$

3. MOTION IN A STRAIGHT LINE

1) The states of motion are relative explain?

A) Motion is relative a person standing in a moving bus is at rest with respect to bus and is in motion with respect to observer.

2) How is the average velocity different from instantaneous velocity?

A) Average velocity is defined as the ratio of total displacement to the total time.

Velocity of a particle at a particular instant of time is known as instantaneous velocity.

Incase of uniform motion instantaneous velocity = average velocity

3) Give an example where the velocity of an object is zero but the acceleration is not zero?

A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2 . what is the average velocity?

A) Average speed = $\frac{Total\ distance}{Total\ time}$

$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$

$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



$(v) = \frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{\frac{2L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$[v] = \frac{2}{\left[\frac{v_1+v_2}{v_1v_2}\right]}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$

4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?

A) Let the vector is $\bar{A}$

Vertical component of $\bar{A}$ = A sinθ

Horizontal component of $\bar{A}$ = A cosθ

When θ is the angle with x -axis

Given A sinθ = A cos θ

$\Rightarrow \frac{\sin\theta}{\cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$

$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?

A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?

A) Given $|P| = 3$ $|\bar{Q}| = 5, Q = 60^o$

Magnitude of resultant

R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$


R = $\sqrt{3^2 + 5^2 + 2.3.5\cos 60}$

R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis

A) $\bar{A} = i + j$

If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX}$ = 1 $\boxed{\alpha = 45^o}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?

A) $\bar{P} + \bar{Q} = (Q + 4)i + (4 + 4)j + (10 + 14)K$

$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$

Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$

= $\sqrt{36 + 64 + 576}$

= $\sqrt{676}$

= 26 units

6) Can vector of magnitude zero have non zero components?

A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,

If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is

$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?

A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?

A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$

Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$

Magnitude of their resultant,

R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$

R = $\sqrt{7^2 + 24^2 + 2 \cdot 7 \cdot 24\cos 90^0}$

R = $\sqrt{625}$

R = 25 units

(Dwaraka) https://t.me/telugudailynews

■ మంత్రి హరీశ్‌రావు చొరవతో 10 సీసీ కెమెరాలు ఏర్పాటు
■ సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
■ అభినందించిన రూరల్ ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి

నిఘా నీడలో 'లక్ష్మీదేవిపల్లి'..



సిద్దిపేట రూరల్ : సేంద్రియ వ్యవసాయం, వందశాతం మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలతో ఆదర్శంగా నిలుస్తున్న లక్ష్మీదేవిపల్లి గ్రామం.. మరోసారి తన ఘనతను నిరూపించుకుంది. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా గ్రామంగా మారింది. గ్రామంలో గతేడాది రెండు నేర సంఘటనలు జరుగడంతో గ్రామ ప్రజలంతా తీర్మానం చేసి గ్రామ పంచాయతీ నిధులతో 10 సీసీ కెమెరాలు ఏర్పాటుచేశారు. గతేడాది నుంచి గ్రామ పరిధిలో 4 నేర సంఘటనలు జరిగాయి. గ్రామానికి చెందిన బింగి లక్ష్మి మహిళా రైతు ట్రాక్టర్‌ను దొంగిలించారు. దొంతరబోయిన మల్లేశం అనే వ్యక్తి.. ఇంట్లో నుంచి బయలుదేరిన మరుసటి రోజు అనుమానాస్పదంగా బావిలో శవమై కనిపించాడు. ఇప్పటికీ ఈ కేసులు విచారణలో ఉన్నాయి. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని గ్రామాలను నిఘా నీడలో ఉంచుకోవాలన్న సిద్దిపేట పోలీసు కమిషనర్ ఆదేశాలతో గ్రామస్తులు ముందుకు కదిలారు. సిద్దిపేట రూరల్ పోలీసులు నిర్వహించిన 'నేను సైతం' కార్యక్రమం ద్వారా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో గ్రామపంచాయతీకి రూ.2.20 లక్షలు మంజూరు చేయడంతో గ్రామ ప్రధాన వీధుల్లో 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.



గ్రామపంచాయతీలో ఎల్‌సీడీ తెరపై గ్రామంలో అమర్చిన సీసీ కెమెరాల దృశ్యాలు

పంచాయతీ నిధులతో సీసీ కెమెరాలు..

గ్రామంలోనికి ఎవరు వచ్చిన కెమెరాలో రికార్డు అయ్యేలా 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ వద్ద మూడు కెమెరాలు, హనుమాన్ దేవాలయం వద్ద ఒకటి, ఎస్సీ కాలనీ వద్ద ఒకటి, సిద్దిపేట నుంచి ముస్తాబాద్ వెళ్లే మార్గంలో రెండు కెమెరాలు బిగించారు. వీటన్నింటినీ గ్రామ పంచాయతీలో ఉన్న ఎల్‌సీడీ తెరకు అనుసంధానం చేయడంతోపాటు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లోనూ వీక్షించేందుకు వై-ఫై ద్వారా అనుసంధానించారు. దీంతో గ్రామంలో ఎలాంటి దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా ఉంచుతారు. ఎలాంటి నేరం జరిగినా నేరస్తులను పట్టుకోవడానికి సులభతరమవుతుంది.

ప్రజల భద్రతకు పటిష్ఠ నిఘా..



ప్రజల భద్రత, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయి. గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు మంత్రి హరీశ్‌రావు సహాయంతో అనేక పనులు చేపడుతున్నాము. ఇందులో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, గ్రామానికి మంచి రక్షణ కల్పించాము. -దండురాజు (ఎంపీటీసీ)

మంత్రి హరీశ్‌రావు కృషితోనే..



మంత్రి హరీశ్‌రావు కృషితోనే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ, ప్రజలకు భద్రత కల్పించడానికి మంత్రి గ్రామపంచాయతీకి ప్రత్యేక నిధులు మంజూరు చేశారు. ఈ నిధుల తో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. - పెద్ది భిక్షపతి, (టీఆర్‌ఎస్ నాయకుడు)


అన్నిగ్రామాల్లో సీసీ కెమెరాలు..



మండలంలో ఇప్పటికే ఇర్కోడులో సీసీ కెమెరాలు ఉండగా, ఇప్పుడు లక్ష్మీదేవిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేశాము. ప్రజల భద్రత కోసం అన్ని గ్రామాల్లో 'నేను సైతం' కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. - శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ (సిద్దిపేట రూరల్)

విద్యార్థి నేత శ్రీనివాస్‌కు సముచిత స్థానం

■ గంగాపూర్ సొసైటీ చైర్మన్ మూర్తి బాల్‌రెడ్డి
■ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు గ్రామస్తుల ప్రత్యేక కృతజ్ఞతలు



గంగాపూర్‌లో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ బాల్‌రెడ్డి, గ్రామస్తులు

చిన్నకోడూరు : తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులను ఏకతాటిపైకి తీసుకవచ్చి ఉద్యమించిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు సీఎం కేసీఆర్.. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి ఇవ్వడం హర్షణీయమని గంగాపూర్ సొసైటీ చైర్మన్ మూర్తి బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గంగాపూర్‌లో గ్రామస్తులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మా గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్.. పేదరికంలో పుట్టి ఉస్మానియా యూనివర్సిటీలో చదివి డాక్టరేట్ అందుకున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఓయూ విద్యార్థులను ఉద్యమంలో పాల్గొనేలా ఎర్రోళ్ల శ్రీనివాస్ కృషి చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు మంచి అవకాశం కల్పించినందుకు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ముత్యం రామాగౌడ్, టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పన్యాల లింగారెడ్డి, రైతు సమన్వయ గ్రామ కన్వీనర్ చింతల రాజయ్య, ఉప సర్పంచ్ ఎర్ర సాయిలు, నాయకులు ఎర్ర శంకర్, ముత్యం రామచంద్రం, రాజేల్లయ్య, వెంకటరెడ్డి, భూపతిరెడ్డి, చంద్రం, భూమయ్య, ఎర్ర యాదయ్య, దరుపల్లి మహేందర్, ముత్యం భూమయ్య పాల్గొన్నారు.

'నిఘా'కు సహకరించాలి..



'నేను సైతం'లో మాట్లాడుతున్న సీఐ సైదులు

సిద్దిపేట రూరల్ : గ్రామాల్లో నిఘా పటిష్ఠం చేసేందుకు యువత సహకరించాలని సీఐ సైదులు సూచించారు. శుక్రవారం మండలంలోని పెద్దలింగారెడ్డిపల్లిలో 'నేను సైతం' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పెద్దలింగారెడ్డిపల్లిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రజాప్రతినిధులు, యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సామాజిక సమస్యలు పరిష్కరించడంలో పోలీసులు ముందుంటారని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మంత్రి చొరవతో నిర్వహిస్తున్న జాబ్ మేళాలల్లో పాల్గొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కిషన్, ఎంపీటీసీ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

తేది: 05-01-2018

ఇందుమూలముగా నా క్లయింటు విష్ణు శర్మ తండ్రి గోవర్ధన్ శర్మ వయస్సు 34 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాస ఇంటి నం. 12-1-30/1, సిద్దిపేట ఆధార్ నం. 2049 9806 3460, సెల్ నం. 7569177520 గారి సూచన మేరకు దిగువ చూపిన వారికి మరియు సమస్త ప్రజలకు తెలియచేయునదేమనగా సిద్దిపేట పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిష్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నం. 693/2016 ద్వారా సిద్దిపేట పురపాలక సంఘ ఆస్తి పన్నుల డిమాండు రిజిస్టర్‌నకు మరియు అసెస్‌మెంట్ నం.1113008617నకు సంబంధించిన హద్దులు తూర్పు: 30 ఫీట్ల పురపాలక సంఘ రోడ్డు, పడమర: ఇతరుల ఇల్లు నం. 12-1-86, ఉత్తరం: ఓంకార్ పద్మగారి ఇల్లు నం. 12-1-86, దక్షిణం: అన్సారి గారి ఇల్లు నం. 12-1-50 గాగల, 95 చ.గ.లో నిర్మాణము చేయబడిన రేకుల ఇల్లు నం. 12-1-49 ఇల్లుపై ఎలాంటి ఋణాధి భారాలు గాని తగాదాలు గాని ఎవరితో లేవని శ్రీమతి పుల్లం వెంకటలక్ష్మి భర్త గారు వారి కుటుంబ అవసరాల నిమిత్తము విక్రయించుటకు నిశ్చయించగా, అందుకు నా క్లయింటు విష్ణు శర్మ తండ్రి గోవర్ధన్ శర్మ అట్టి ఇంటి నం. 12-1-49ను కొనుగోలు చేయుటకు అంగీకరించి శ్రీమతి పుల్లం వెంకటలక్ష్మి గారికి విక్రయ ప్రతిఫల భాగముగా పెద్ద మొత్తమును చెల్లించి, విక్రయ ఒప్పందమును శ్రీమతి పుల్లం వెంకటలక్ష్మితో కుదుర్చుకున్నాడు. అట్టి విక్రయ ఒప్పందంపై గాని, 95 చ.గ. విస్తీర్ణముపై గాని, హద్దులపై గాని, ఆయా ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర ఉత్తర్వుల ననుసరించి గాని అట్టి ఇల్లుకై శ్రీమతి పుల్లం వెంకటలక్ష్మి గారిచే విక్రయ దస్తావేజును వ్రాయించుకొని, రిజిస్టర్ చేయించుకొని నా క్లయింటు స్వాధీనము చేసుకొను విషయమున ఎవరికైన ఏవైనా అభ్యంతరములు, ఆక్షేపణలు, నిషేధిత ఉత్తర్వులు ఉన్నచో, అభ్యంతర పత్రమును తగు సాక్ష్యాధార దస్తావేజులతో తేది: 16-01-2018 సోమవారం సాయంత్రం 5.00 గంటలలోగా దిగువ చేవ్రాలు చేసిన నాకు మరియు సంబంధిత సిద్దిపేట పట్టణ సబ్ రిజిస్ట్రార్ గారికి అందజేయాలని, ఆ తదుపరి, అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఎవరికిని లేవని, అట్టి ఇల్లుకై శ్రీమతి పుల్లం వెంకటలక్ష్మి గారిచే విక్రయ దస్తావేజును తేది: 20-01-2018న గాని, ఆ తదుపరి గాని వ్రాయించుకొనుటకు తగు చర్యలు గైకొనునని, ఈ బహిరంగ ప్రకటనను పురస్కరించుకొని సకాలములో స్పందించకుంటే, రిజిస్టర్ దస్తావేజు నం.693/2016, 2099/2002లకు సంబంధించిన ఇల్లు యాజమాన్య హక్కుల విషయమున ఉత్పన్నమగు సమస్యలకు సంబంధిత అధికారులు మరియు సంబంధితులు వ్యక్తిగతముగా బాధ్యత వహించాల్సి ఉంటుందని, నా క్లయింటు బాధ్యుడు కాదని తెలియచేయుచున్నాను.

సెల్ నం. 9866147243

సం/- ఎ. కాంతారావు,
న్యాయవాది & నోటరీ
సిద్దిపేట-502103

దీని ప్రతి
1. శ్రీయుత సిద్దిపేట పురపాలక సంఘ కమీషనర్ గారికి
2. శ్రీయుత సిద్దిపేట పట్టణ సబ్ రిజిస్ట్రార్ గారికి
3. సిద్దిపేట అర్బన్ మండల రెవెన్యూ తహశీల్దారు గారికి

మంత్రి హరీశ్‌రావును కలిసిన డీటీవో రమేశ్‌రెడ్డి



సిద్దిపేట అర్బన్ : నూతన సంవత్సరం పురస్కరించుకొని భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో సిద్దిపేట డీటీవో రమేశ్‌రెడ్డి శుక్రవారం ఉదయం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. డీటీవో వెంట ఏవో రామ్‌సింగ్, ఏఎంవీఐ జోసెఫ్ ఉన్నారు.

కొడుకు నుంచి రక్షణ కల్పించాలని వృద్ధుడి వేడుకోలు



బాధితుడు లక్ష్మీనర్సయ్య

సిద్దిపేట టౌన్ : తన కొడుకు నుంచి ప్రమాదం ఉందని.. తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని తండ్రి లక్ష్మీనర్సయ్య మొరపెట్టుకున్నాడు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో లక్ష్మీనర్సయ్య మాట్లాడారు. కొండపాక మండలం సిరిసినగండ్ల గ్రామానికి చెందిన తనకు ముగ్గురు కుమారులు ఉండగా, చిన్న కొడుకు మృతి చెందినట్లు చెప్పారు. పెద్దకొడుకు శ్రీనివాస్‌కు ఆలియాబాద్‌కు చెందిన అమ్మాయితో వివాహం చేశానని తెలిపాడు. తరచూ భార్యభర్తలు గొడవ పెట్టుకునేవారని తెలిపాడు. కోడలు గర్భం దాల్చితే శ్రీనివాస్ అబార్షన్ చేయించాడన్నారు. నానా హింసలు పెట్టగా తల్లిగారింటికి వెళ్లి కేసు పెట్టిందని చెప్పాడు. ఈ క్రమంలోనే పెద్ద సమక్షంలో విడాకులు తీసుకున్నట్లు పేర్కొన్నాడు. ఇందుకుగాను తనకున్న రెండెకరాల భూమి అమ్మి రూ.లక్షా 20వేలు ఇచ్చినట్లు లక్ష్మీనర్సయ్య తెలిపాడు. నాటినుంచి తన కొడుకు శ్రీనివాస్ నెలవారి ఖర్చుల నిమిత్తం ఒక్క రూపాయి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించాడు. బతుకుదెరువు కోసం గ్రామాన్ని వదిలి ఘట్‌కేసర్‌కు వెళ్లి బతుకుతున్నట్లు తెలిపాడు. తాను కొంత డబ్బు సంపాదించుకొని తిరిగి భూమి కొనుగోలు చేయగా, ఆ భూమి తనకే కావాలని, ఇవ్వకపోతే చంపేస్తానని శ్రీనివాస్ బెదిరిస్తున్నాడని ఫిర్యాదు చేశాడు. కొడుకు నుంచి రక్షణ కల్పించి న్యాయం చేయాలని లక్ష్మీనర్సయ్య కోరారు.

అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో రామంచ విద్యార్థుల ప్రతిభ

చిన్నకోడూరు : సిద్దిపేటలో నిర్వహించిన అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన టోర్నమెంట్‌లో రామంచ విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి 17 పతకాలు సాధించారని పీఈటీ ఉప్పలయ్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. అథ్లెటిక్స్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు 9 బంగారు, 5 వెండి, 3 రజత పతకాలు సాధించారని వివరించారు. అండర్ -14 బాలికల విభాగంలో వైష్ణవి, 200 మీటర్ల లాంగ్ జంప్, హైజంప్ మూడింటిలో ప్రథమ స్థానం సాధించన్నారు. 400 మీటర్ల పరుగుపందెంలో వెన్నెల ప్రథమ, షాట్‌పుట్‌లో హారిక ద్వితీయ, అండర్ -10 బాలికల విభాగంలో పూజిత ప్రథమ, స్ఫూర్తి ద్వితీయ బహుమతి సాధించారన్నారు. అండర్ -10 బాలుర విభాగంలో లాంగ్‌జంప్‌లో చరణ్, అభిలాష్, అండర్ -12 విభాగంలో అజయ్ పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలను సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

(Dwaraka) https://t.me/telugudailynews

భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం

ఆర్డీవో విజయేందర్‌రెడ్డి

గజ్వేల్, నమస్తే తెలంగాణ : భూ నిర్వాసితులను ప్రభుత్వం అన్ని విధాల పరిశీలించి మెరుగైన పరిహారం అందిస్తుందని ఆర్డీవో విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ నగరపంచాయతీ పరిధిలోని క్యాసారంలో శుక్రవారం జరిగిన గ్రామసభలో కాళేశ్వరం ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం భూసేకరణపై రైతులతో చర్చించారు. గ్రామానికి చెందిన 58 మంది రైతులకు 52 ఎకరాలు సేకరించాల్సి ఉందని ఇందులో కొంత భాగం ఓపెన్, మరికొంత భాగం ఇన్‌వెల్ కాలువ తొవ్వడం జరుగుతుందన్నారు. కొండపోచమ్మ నుంచి కాలువ ద్వారా వివిధ గ్రామాలకు సాగునీరు, మంచి నీటి సరఫరా చేస్తారని రైతులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సంప్రదించాలని ఆర్డీవో కోరారు. 13వ ప్యాకేజీ కింద జరగనున్న కాలువ నిర్మాణ పనులకు రైతులు సహకరించాలని, త్వరలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి భూ విలువను ప్రకటిస్తామని పేర్కొన్నారు. 2013 చట్టం కింద భూసేకరణతో పాటు ప్రభుత్వం ఇటీవల అందుబాటులోకి తెచ్చిన 123జీవో ప్రకారం కూడా భూసేకరణ కొనసాగుతుందన్నారు. రైతులు ఏది అంగీకరిస్తే దాని ప్రకారం ప్రభుత్వం భూ విలువను లెక్కకట్టి పరిహారం అందిస్తుందని తెలిపారు. స్థానికంగా నిర్మించనున్న కాలువ 11 మీటర్ల లోతు, 100 మీటర్ల వెడల్పుతో నిర్మాణం జరుగుతుందని ఇంజినీర్లు తెలిపారు. కాగా, నగరపంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ క్యాసారం నగరపంచాయతీ పరిధిలో ఉందని గతంలో రైల్వే లైన్, రింగురోడ్డు నిర్మాణం సమయంలో మిగతా గ్రామాల కన్నా తక్కువ రేటు కట్టించడం వల్ల నష్టపోయారని వాటిని దృష్టిలో పెట్టుకొని రైతులకు న్యాయమైన ధరలు నిర్ణయించాలని అధికారులను కోరారు. సమావేశంలో స్థానిక తహసీల్దార్ నిర్మల, కౌన్సిలర్‌లు వంటేరు బుచ్చమ్మ, సుభాష్‌చంద్రబోస్, నాయకులు నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, చారి, మల్లారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామసభలో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో విజయేందర్‌రెడ్డి

చేబర్తిలో గ్రామసభ

మర్కూక్ : మండలంలోని చేబర్తి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ బాల్‌రాజ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య నిర్వహణ, వైకుంఠధామం పనులు త్వరగా పూర్తి చేయాలని నిర్ణయించారు. గ్రామంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చర్చించారు. అలాగే స్వచ్ఛ భారత్‌లో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే గ్రామం పరిశుభ్రంగా మారుతుందన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో రాణించిన విద్యార్థిని

జగదేవ్‌పూర్ : సిద్దిపేటలో గురువారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జగదేవ్‌పూర్ ఎస్వీఎన్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని మానస సత్తాచాటి పథకం గెలుపొందినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ తమ విద్యార్థి అండర్ 12 విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో పాల్గొనగా జిల్లా స్థాయిలో 3వ స్థానంలో నిలిచింది. విద్యార్థిని మానసను పాఠశాలలో ఉపాధ్యాయ బృందంతో పాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు కార్యక్రమంలో పీఈటీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కుకునూర్‌పల్లి విద్యార్థులు

కొండపాక : సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కుకునూర్‌పల్లి విద్యార్థులు తమ సత్తాను చాటారు. అథ్లెటిక్స్‌లోని పలు అంశాల్లో పాఠశాలకు చెందిన 9మంది విద్యార్థులు ఎంపికై పాఠశాలకు మంచి పేరును తీసుకవచ్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు తెలిపారు. అథ్లెటిక్ జూనియర్ విభాగంలో 300 మీటర్ల పరుగు పందెంలో పాఠశాలకు చెందిన ఆర్. చందు ప్రథమ బహుమతిని సాధించగా బాలికల విభాగంలో కే. కావ్య ద్వితీయ బహుమతి, ఆర్. రోజా తృతీయ బహుమతిని అందుకున్నారు. 200మీటర్ల పరుగు పందెంలో జే. మహేశ్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నాడు. 400 మీటర్ల పరుగు పందెంలో బాలికల విభాగంలో కనకవ్వ తృతీయ బహుమతి అందుకోగా బాలుర విభాగంలో దేవేందర్ తృతీయ బహుమతిని సాధించారు. 800 మీటర్ల లాంగ్ పరుగు పందెంలో డీ. దేవేందర్ తృతీయ బహుమతిని అందుకున్నాడు. సబ్ జూనియర్స్ విభాగంలో 200మీటర్ల పరుగు పందెంలో ప్రథమ బహుమతిని, 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి టీ. విక్రమ్ కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో సత్తాచాటిన ఆర్. చందు, టీ. విక్రమ్‌లు ఈనెల 8,9 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవ్వనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు నాగరాజు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు మంచి శిక్షణ అందించిన వ్యాయమా ఉపాధ్యాయురాలు గంగభవానిని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

నెంటూర్‌లో రేపు యోగా శిక్షణ ప్రారంభం

వర్గల్ : మండలంలోని నెంటూర్ లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పతంజలి సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్నట్లు శిక్షకురాలు జయశ్రీ తెలిపారు. ప్రజాసంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా తమ సంస్థ ద్వారా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానిక విశ్వశాంతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే ఉచిత యోగా శిక్షణలో పాల్గొనదల్చుకునేవారు 9949379033 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

గజ్వేల్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్

తనిఖీల్లో 24 బైక్‌లు సీజ్

గజ్వేల్‌టౌన్: గజ్వేల్ పట్టణ సమీపంలోని సంగాపూర్ కాలనీలో శుక్రవారం తెల్లవారు జామున సిద్దిపేట సీపీ ఆదేశానుసారం గజ్వేల్ సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. తెల్లవారు జామున గజ్వేల్ పోలీస్ స్టేషన్ నుంచి బృందాలుగా విడిపోయి ఇంటింటికీ వెళ్లి తనిఖీలు చేపట్టగా 24 ద్విచక్ర వాహనాలను స్వాధీన పర్చుకొని సీజ్ చేశారు. వీటికి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో పోలీసులు వాహనాలకు స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులకు సహకరించడంతో పాటు, పట్టణంలోని వివిధ కాలనీల్లో పోలీసులు తిరిగి చేపట్టేత నిఖీలకు కూడా పట్టణవాసులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. పరిచయం లేని వారికి ఇల్లు అద్దెకు ఇవ్వవద్దన్నారు. వాహనాలకు ఎలాంటి ఆర్సీలు లేకుండా నడిపినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అపరిచితులు పట్టణంలో తిరుగుతున్నట్లు తెలిసిన వారు వెంటనే పోలీసులకు ఫోన్ ద్వారా లేదా 100కు పోన్ చేసి సమాచారం అందించాలన్నారు. వాహనాలు నడిపే వారి వద్ద ఎలాంటి డాక్యుమెంట్‌లు లేకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి విలువైన ప్రాణాలు కోల్పోవద్దన్నారు. కార్డన్ సెర్చ్‌లో ఎస్ఐలు కమలాకర్, ప్రసాద్, వీరన్న, శ్రీశైలంలతో పాటు మరో 48 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

దేవేందర్‌రెడ్డి దళితుల పక్షపాతి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

కొండపాక: డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి దళితుల పక్షపాతి అని కొండపాక ఉప సర్పంచ్ ఆరె భాస్కర్ అన్నారు. ఇటీవల గ్రామంలో జరిగిన సంఘటనకు దేవేందర్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేకపోయినా కొన్ని సంఘాలు కావాలనే రాజకీయ రంగును అద్దాయన్నారు. గ్రామంలో దేవేందర్‌రెడ్డి దళితుల అభ్యున్నతికి పాటుపడడంతో పాటు వారిని ప్రజాప్రతినిధులుగా ప్రజాసేవలోకి తీసుకవచ్చేందుకు కూడా ఎంతో సేవ చేశారన్నారు. అయితే గ్రామంలోని ప్రజాప్రతినిధులు ఒక రోజు విలేకరుల సమావేశంలో అనుకూలంగా మాట్లాడుతూ మరుసటి రోజే విమర్శిస్తూ ద్వంద వైఖరిని ప్రదర్శిస్తున్నారన్నారు. దేవేందర్‌రెడ్డికి గ్రామస్తులందరం అండగా నిలుస్తామని ఎలాంటి రాజకీయ శక్తులు ఆయనకు వ్యతిరేకంగా పనిచేసిన అడ్డుకుంటామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, యాదగిరి, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పెరుమళ్లనగర్‌లో సీసీరోడ్ల పనుల ప్రారంభం

కొండపాక: మండల పరిధిలోని దుద్దెడ మదిర గ్రామమైన పెరుమళ్లనగర్‌లో శుక్రవారం సీసీరోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. కొండపాక ఇన్‌చార్జి ఎంపీపీ బైరెడ్డి రాధాకిషన్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి సీసీరోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుమళ్లనగర్‌లో రూ. 15 లక్షలతో సుమారు 480 మీటర్ల దూరం సీసీరోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో చిన్నచిన్న పల్లెలు, తండాలు కూడా అభివృద్ధి పథంలో దూసుకపోతున్నాయన్నారు. దుద్దెడ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన నిధులతో గ్రామంలోని అన్ని వీధుల్లోను సీసీరోడ్లు, డ్రైనేజీలను నిర్మించామన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయనంత అభివృద్ధిని సీఎం కేసీఆర్ అనతి కాలంలో చేసి చూపారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాకీ భూమవ్వ, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు తోటకూర మల్లేశం, ఎర్రవల్లి ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు, టీఆర్ఎస్ నాయకులు దోమ ఎల్లంయాదవ్ పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

అక్కారంలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ

గజ్వేల్‌టౌన్ : మండల పరిధిలోని అక్కారంలో శ్రీగిరిపల్లి పీహెచ్‌సీ సిబ్బంది శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో 30 సంవత్సరాల పైబడిన వారికి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చిన్నమల్లయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్యుల సూచనలను పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఎంపీటీసీ కవిత తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి

జగదేవ్‌పూర్ : ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ రాధ అన్నారు. శుక్రవారం మండల పరిధి పీర్లపల్లి గ్రామంలో ఏర్పాటు గ్రామజ్యోతి గ్రామసభలో మాట్లాడారు. పారిశుద్ధ్య నిర్వహణ, మిషన్ భగీరథ, హరితహారానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని దీనిని ప్రజలు సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. తమ ఇంటి పరిసరాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా స్వచ్ఛ గ్రామంలో భాగస్వాములు కావాలన్నారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను ప్రజలంతా సమష్టిగా సంరక్షించుకోవాల్సి అవసరం ఉందన్నారు. అంతకు ముందు గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు గ్రామ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై కమిటీ నిర్వాహకులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధ, పలువురు గ్రామజ్యోతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పీర్లపల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గజ్వేల్‌టౌన్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అందుకు ప్రతి రోజు యోగాను అలవర్చుకొని క్రమం తప్పకుండా చేయాలని గజ్వేల్ పట్టణ స్వాభిమాన్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ నరేశ్‌బాబు అన్నారు. శుక్రవారం యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్న క్రమంలో చాలా మంది యోగా చేయడాన్ని ఇష్టపడుతున్నారని ఇదే స్ఫూర్తితో గ్రామీణ ప్రాంతాల్లో కూడా యోగాను నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిళా పతంజలి యోగా సమితి అధ్యక్షురాలు జయలక్ష్మి, రంగాచారి, కుమారస్వామి, బండ్ల నర్సింలు, బలరాం, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

జలం పైలం..!



సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి:

జిల్లాలో భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతున్నది. ఈ క్రమంలో అందోళన వ్యక్తం అవుతున్నది. గడిచిన నవంబర్ నుంచి డిసెంబర్ నెలాఖరు వరకు అంటే ఒక్క నెలలోనే జిల్లాలో సరాసరి మీటరు లోతుకు జలమట్టం పడిపోయింది. జిల్లా సరాసరి 12.01 మీటర్లుగా ఉండగా కంగ్టిలో 28.045 మీటర్లకు నీటిమట్టం పడిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. నీటి మట్టం పడిపోతున్న క్రమంలో కొత్తగా బోర్లు వేయడంపై అధికార యంత్రాంగం నిషేధం విధించింది. బోర్లు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న క్రమంలో ఆటోస్టార్టర్ల తొలగింపుపై కూడా చర్చ జరుగుతున్నది. స్టార్టర్లు తొలగించని క్రమంలో జలమట్టం మరింత వేగంగా తగ్గిపోనున్నదని భూగర్భజల శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా స్ప్రింక్లర్లు, డ్రిప్ సాగుపై రైతులు దృష్టి సారించాలని, ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు కోరుతున్నారు. ఇదిలాఉండగా అమీన్‌పూర్ మండలంలో కేవలం 2.26 మీటర్ల వద్ద నీరుండడం గమనార్హం. ఇక్కడ కూడా ఒక్క నెలలో 0.24 మీటర్ల మేర నీటిమట్టం పడిపోయింది. కొత్తగా బోర్లు వేయకుండా, ఉన్న నీటిని పొదుపుగా వాడుకుని భూగర్భ జలమట్టం పడిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది. జిల్లాలో నీటిమట్టం పడిపోతున్న తీరు ఇలా....

కంగ్టి మండలంలో అట్టడుగుకు...

భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతున్నది. ఈ క్రమంలో నీటివృథాను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది. జిల్లాలో 26 మండలాలుండగా కంగ్టి మండలంలో భూగర్భ జలమట్టం అట్టడుగున ఉన్నది. జిల్లా వ్యాప్తంగా నీటి మట్టం సరాసరి 12.01 మీటర్లు ఉండగా కంగ్టి మండంలో 28.45 మీటర్ల లోతుకు జలమట్టం పడిపోయింది. ఇదే మండలంలో 2016 డిసెంబర్‌లో 6.30 మీటర్ల లోతున నీరుండడం గమనార్హం. ఏడాది కాలంలో ఇక్కడ ఏ స్థాయిలో నీటిమట్టం పడిపోయిందో లెక్కలు చెబుతున్నాయి. వేగంగా జలమట్టం పడిపోతున్న మండలాల జాబితాలో హత్నూర 22.48 మీటర్లు, గుమ్మడిదల 21.28 మీటర్లు, సంగారెడ్డి 20.43 మీటర్లు, కొండాపూర్ మండలంలో 17.71 మీటర్లలోతున నీరున్నది. భూగర్భ జలమట్టం పడిపోతున్న నేపథ్యంలో కొత్త బోరుబావులు తవ్వకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.





రాజంపేట పైప్‌లైన్ రోడ్డులో వాల్వు నుంచి వృథాగా పారుతున్న నీరు

కల్పగూర్ ప్రాంతంలో తాగునీటి పైప్‌లైన్ పగలడంతో వృథాగాపోతున్న నీరు



పటాన్‌చెరులో నెలలోనే 3.72 మీటర్ల లోతుకు...

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరు మండలంలో భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతున్నది. ఒక్క నెలలోనే మండలంలో 3.72 మీటర్ల లోతుకు జలమట్టం పడిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ మండలంలో గత నవంబర్ నెలలో 7.53 మీటర్ల లోతులో ఉన్న నీరు డిసెంబర్ వచ్చే సరికి 11.25 అడుగుల లోతుకు పడిపోయాయి. కల్హేర్ మండలంలోని బాచపల్లిలో నవంబర్‌లో 17.07 మీటర్లు ఉండగా డిసెంబర్‌లో 20.81 మీటర్ల లోతుకు పడిపోయాయి. ఇక్కడ కూడా ఒక్క నెలలో 3.71 మీటర్ల మేర నీటి మట్టం పడిపోవడం గమనార్హం. అదేవిధంగా పై ఒక్క నెలలోనే కోహీర్ మండలంలోని కొత్తూరు గ్రామంలో 2.32 మీటర్లు, రామచంద్రాపురం మండలంలో 1.96 మీటర్లు, రాయికోడ్‌లో 1.94 మీటర్లు, పుల్కల్‌లో 1.79 మీటర్లు, కంది మండలం బ్యాతోల్ గ్రామంలో 2.03 మీటర్లు, మొగుడుంపల్లిలో 1.87 మీటర్ల లోతుకు జలమట్టం పడిపోవడం ఆందోళన కలిగిస్తున్నది.

అమీన్‌పూర్‌లో 2 మీటర్లలోనే నీళ్లు....

జిల్లాలో అమీన్‌పూర్ మండలంలోని భూగర్భ జలమట్టం కేవలం 2.26 మీటర్ల వద్దే ఉండడం విశేషం. ఈ మండలంలో నవంబర్ నెలలో 2.02 మీటర్ల ఉండగా డిసెంబర్ వచ్చే సరికి 2.26 మీటర్ల లోతుకు జలమట్టం పడిపోయింది. ఇక్కడే 2016 డిసెంబర్ నెలలో కేవలం 1.21 మీటర్లలోతునే నీరుండడం గమనార్హం. వట్‌పల్లి మండలంలో 3.68 మీటర్లు, రాయికోడ్‌లో 3.84 మీటర్లులోతునే నీరున్నది. అదేవిధంగా నాగల్‌గిద్దలో 5.08 మీటర్లు, నారాయణఖేడ్‌లో 5.41 మీటర్లు, ఝరాసంగంలో 6.82 మీటర్లలో నీరున్నది. ఈ మండలాల్లో పరిస్థితి కొంత వరకు బాగానే ఉన్నదని చెప్పుకోవచ్చు. మిగతా మండలాల్లో మాత్రం వేగంగా నీటిమట్టం పడిపోతున్న తరుణంలో ఆందోళన వ్యక్తం అవుతున్నది.

ఆటోస్టార్టర్లు తొలగించాల్సిందే...

భూగర్భజలమట్టం పడిపోతున్న క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి ఆటోస్టార్టర్లపై పడింది. గతంలో కరెంట్ సరఫరా సరిగా లేని సమయంలో రైతులంతా తమ బోరుబావుల వద్ద ఆటోస్టార్టర్లను ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం సాగుకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. జిల్లాలో 84,927 వ్యవసాయ కనెక్షన్లు ఉండగా 67వేలకు పైగా మోటర్లకు ఆటోస్టార్టర్లు ఉన్నట్టు వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. వాటిని అలాగే ఉంచడం వల్ల అదేపనిగా మోటర్లు నడిచి నీరు వృథా కానున్నదని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమరూపంలో వాటిని తొలగించాల్సిన అవసరమున్నదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో విద్యుత్‌శాఖ కరపత్రాలు, దండోరాలతో ప్రచారానికి సన్నద్ధం అవుతున్నది. అయితే రైతులే స్వచ్ఛందంగా స్టార్టర్లు తొలగించుకుని అధికారులకు సహకరించాల్సిన అవసరం ఉన్నది.

గత నెల డిసెంబర్ నెలాఖరు వరకు జిల్లాలోని 26 మండలాల పరిధిలో నమోదైన భూగర్భ జలమట్టం వివరాలు (మీటర్ల లోతులో)...

క్రసం	మండలం	భూగర్భ జలమట్టం (మీటర్లు)
1.	కంగ్టి	28.45
2.	హత్నూర	22.48
3.	గుమ్మడిదల	21.28
4.	సంగారెడ్డి	20.43
5.	కొండాపూర్	17.71
6.	జహీరాబాద్	15.89
7.	కల్హేర్	15.07
8.	అందోల్	14.45
9.	ఆర్సీపురం	14.03
10.	న్యాల్‌కల్	13.15
11.	సదాశివపేట	10.47
12.	కోహీర్	10.41
13.	కంది	10.29
14.	జిన్నారం	9.51
15.	పుల్కల్	9.22
16.	సిర్గాపూర్	9.18
17.	మొగుడంపల్లి	8.37
18.	పటాన్‌చెరు	7.46
18.	మనూరు	7.0
20.	ఝరాసంగం	6.82
21.	మునిపల్లి	6.34
22.	నారాయణఖేడ్	5.41
23.	నాగల్‌గిద్ద	5.08
24.	రాయికోడ్	3.84
25.	వట్‌పల్లి	3.68
26.	అమీన్‌పూర్	2.26
జిల్లా సరాసరి		**12.01**

స్ప్రింక్లర్, డ్రిప్ సాగుపై దృష్టి సారించాలి...

ఉమ్మడి మెదక్ జిల్లాలో భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతున్నది. ఈ పరిణామం ఆందోళన కలిగిస్తున్నది. ఉమ్మడి జిల్లాలో కొత్త బోర్ల తవ్వకంపై నిషేధం ఉన్నది. బోర్లు వేస్తే రిగ్గు యజమానులపై రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. నీటి వృథాను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. ప్రధానంగా రైతులు స్ప్రింక్లర్లు, డ్రిప్ సాగుపై దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న క్రమంలో అదేపనిగా బోరు మోటర్లు నడవడం వల్ల భూగర్భ జలమట్టం మరింత పడిపోయే ప్రమాదమున్నది. బోరుబావుల మద్ద ఆటోస్టార్టర్ల తొలగింపుతో పాటు డ్రిప్ సాగుపై రైతులను దృష్టి సారించేలా అధికార యంత్రాంగం అవగాహన కల్పించాలి. కొత్త బోరుబావులకు అనుమతి లేదు. బోర్లు వేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవు.

– వెంకటేశ్వర్లు, డిప్యూటీ డైరెక్టర్ భూగర్భజలశాఖ, ఉమ్మడి జిల్లా



(Dwaraka) https://t.me/telugudailynews

కార్పొరేట్‌ను తలదన్నేలా..!


దవాఖాన లోపలి భాగం...

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : ప్రభుత్వం వైద్యరంగానికి పెద్ద పీట వేస్తున్నది. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేద ప్రజలకు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక వసతులతో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నది. ఈ నేపథ్యంలోనే సిద్దిపేటలో చేపట్టిన 300 పడకల దవాఖాన ప్రారంభానికి సిద్ధమైంది. సిద్దిపేట జిల్లా ఆవిర్భావం రోజు సీఎం కేసీఆర్ సిద్దిపేటకు మెడికల్ కళాశాల మంజూరు చేసిన విషయం తెలిసిందే.. దీంట్లో భాగంగానే మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆరు నెలల్లోనే రూ.20 కోట్లతో దవాఖాన నిర్మాణాన్ని పూర్తి చేయించారు.

సర్కారు దవాఖానలపై ప్రజలకు విశ్వాసం కల్పించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటలోని ప్రభుత్వ దవాఖానలను అభివృద్ధి చేస్తున్నారు. సిద్దిపేటలో మెడికల్ కళాశాల మంజూరు కావడంతో దానికి అనుబంధంగా చేపట్టిన 300 పడకల దవాఖాన నిర్మాణానికి కార్పొరేట్ హంగులు.. అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దారు. ఇప్పటికే వైద్యులు, పరిపాలన విభాగం ఉద్యోగుల నియామకం, పూర్తి స్థాయి సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది నియామకాలు పూర్తయ్యాయి.

త్వరలోనే పూర్తిస్థాయి వైద్య సేవలు

దవాఖానలో ఇప్పటికే ఓపీ సేవలు ప్రారంభం కాగా.. త్వరలోనే పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి రానున్నాయి. మొత్తం 22 విభాగాల ద్వారా వైద్య సేవలు అందించనున్నారు. వీటితో పాటు రోగులను పరీక్షించేందుకు పైతాలజీ, మైక్రోబయోలజీ, బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా దవాఖాన వైద్య కళాశాల విభాగం తప్ప దవాఖాన భవనం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చింది. గత సెప్టెంబర్ మాసంలో ఓపీ సేవలు ప్రారంభం కాగా.. రెండు నెలల్లోనే రోజుకు 1200 నుంచి 1400 మంది రోగులు వస్తున్నారు. రోగులకు ఉచితంగా మందుల పంపిణీతో పాటు రోగులను పరీక్షించేందుకు వైద్య పరికరాలు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఇన్‌పేషెంట్లుగా మరో 200 మంది నమోదు అవుతున్నారు. ఓపీ సేవలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తున్నారు. అలాగే కళాశాల విభాగంలో తరగతుల నిర్వహణకు గదులు సిద్ధమయ్యాయి. ఫర్నిచర్.. ఇతర ఏర్పాట్లు జరుగుతున్నాయి.


ఫార్మసీ విభాగం



సిద్ధమైన దవాఖాన

పేద ప్రజలకు వైద్యం అందించేందుకు దవాఖాన పూర్తి స్థాయిలో సిద్ధమైంది. ఇప్పటికే అవుట్ పేషెంట్ విభాగంలో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. మెడికల్ కళాశాల తరగతులు నిర్వహించేందుకు గదులు కూడా సిద్ధమయ్యాయి. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారులు వచ్చి పరిశీలించగానే వైద్య సేవలను పూర్తి స్థాయిలో ప్రారంభిస్తాం.

–తమిళ అరసి, మెడికల్ కళాశాల పిన్సిపల్


ఓపీ విభాగంలో వెయిటింగ్ హాల్


సిద్ధమైన తరగతి గదులు


ఓపీ నమోదు కేంద్రం

గజ్వేల్‌కు డయాలసిస్ సెంటర్

- ఐదు యూనిట్లతో ఏర్పాటు
- రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అడిషనల్ కమిషనర్, డయాలసిస్ స్పెషల్ ఆఫీసర్ అశోక్


సిద్దిపేట దవాఖానలోని ఐసీయూలో పేషెంట్ల వివరాలు పరిశీలిస్తున్న దృశ్యం

కలెక్టరేట్/ గజ్వేల్, నమస్తే తెలంగాణ : గజ్వేల్‌లో 5 యూనిట్లతో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అడిషనల్ కమిషనర్, డయాలసిస్ స్పెషల్ ఆఫీసర్ డా.అశోక్ తెలిపారు. శుక్రవారం ఆయన సిద్దిపేట ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ సెంటర్, ఐసీయూ, బ్లడ్ కాంపౌండ్స్ సెంటర్లతో పాటు గజ్వేల్ 100 పడకల దవాఖానను పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్దిపేట డయాలసిస్ సెంటర్ పనితీరుపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు కృషితో రాష్ట్రంలోనే మొట్టమొదటి డయాలసిస్ సెంటర్‌ను సిద్దిపేట ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేశామన్నారు. రోగులకు మంచి వైద్య సేవలు అందించి దవాఖానను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపాలని సూచించారు. కొద్ది రోజుల్లోనే మెడికల్ కళాశాల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 39 సెంటర్లు ఏర్పాటు చేస్తుండగా ఇప్పటికే 13 సెంటర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇందులో 33 సెంటర్లు వైద్యవిధాన పరిషత్ పరిధిలోకి, మరో 6 సెంటర్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి వస్తాయన్నారు. గజ్వేల్‌లో త్వరలో వందపడకల దవాఖాన ప్రారంభమవుతుందని, అదే సమయంలో డయాలసిస్ కేంద్రం కూడా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దీంతో పాటు 5 పడకల ఐసీయూ, మరో 5 పడకల ట్రామా కేర్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. సిటీ స్కాన్ కేంద్రం ఏర్పాటుకు కూడా స్థానిక అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని.. ప్రభుత్వం అనుమతిస్తే అందుబాటులోకి వస్తుందన్నారు. అంతకుముందు స్థానిక వంద పడకల దవాఖానలో వివిధ విభాగాలను పరిశీలించారు. ఆయన వెంట ఎన్‌ఆర్‌హెచ్‌ఎం జగన్నాథరెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌వో అమర్‌సింగ్, మంత్రి ఓఎస్డీ బాల్‌రాజు, సిద్దిపేట దవాఖాన సూపరింటెండెంట్ డా.నర్సింహ, డా.క్రాంతి తదితరులు ఉన్నారు.


గజ్వేల్ వంద పడకల దవాఖానను పరిశీలిస్తున్న అశోక్‌కుమార్

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

'రూర్బన్' మిషన్‌తో సీఎం కలలు నెరవేర్చాలి

■ ప్రాజెక్టు రాష్ట్ర అధికారి నర్సింలు ■ గజ్వేల్ మండల అధికారులతో సమావేశం


రూర్బన్ మిషన్‌పై ప్రణాళికలను వివరిస్తున్న రాష్ట్ర అధికారి నర్సింలు

గజ్వేల్ రూరల్ : రూర్బన్ మిషన్ పథకం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసి మోడల్ గ్రామాలు తయారు చేసి సీఎం కలలు సాకారం చేయాలని రూర్బన్ మిషన్ ప్రాజెక్టు రాష్ట్ర అధికారి నర్సింలు అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండల పరిషత్ కార్యాలయంలో రూర్బన్ మిషన్ ప్రణాళికలో అవసరమైన మార్పులు, చేర్పులను ఆయన మండలంలోని ఆయా శాఖల అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మోడల్ మండలంగా తయారు చేయడానికి గజ్వేల్ మండలం ఎంపికైందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రూర్బన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలను పట్టణ స్థాయిలో తయారు చేయడానికి అధికారులంతా కృషి చేయాలన్నారు.

ఇప్పటి వరకు రూర్బన్ మిషన్ కోసం చేసిన ప్రణాళికలో ముఖ్యంగా అంగన్‌వాడీ, పాఠశాల విద్యలపై ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని సూచించారు. పరిపుష్టమైన పౌష్టికాహారంతో పాటు నవీన పద్ధతుల్లో అలంకరణ విద్యాబోధన, అంగన్‌వాడీ కేంద్రాల్లో రూర్బన్ మిషన్ ద్వారా చేపట్టాలన్నారు. అలాగే, ప్రాథమికవిద్య నుంచి ఉన్నత విద్య వరకు కూడా అన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌లను ఏర్పాటు చేయాలనేది సీఎం చిరకాల ఆకాంక్షన్నారు. అలాగే, అన్ని గ్రామాల్లో రహదారుల నవీనీకరణ, విద్యుత్ సదుపాయాలు, పారిశుద్ధ్యం చర్యలు పటిష్టంగా ఉండేందుకు ప్రణాళికలు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో మోడల్ డంపింగ్‌యార్డు ఏర్పాటు చేసి తడిచెత్త పొడిచెత్తను వేరు చేసి వర్మీ కంపోస్టు తయారు చేసి, గ్రామపంచాయతీలకు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. గ్రామపంచాయతీలకు అందజేసిన బ్యాటరీ వాహనాలతో చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రూర్బన్ మిషన్‌పై అధికారులంతా ప్రత్యేక శ్రద్ధ కనబర్చి సీఎం ఆశయాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ సుధాకర్, మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి, ఎంపీడీవో దామోదర్‌రెడ్డి, ఈవోపీఆర్డీ యాదయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఖేల్ కూద్ పోటీల్లో 'ఆవాస' విద్యార్థుల ప్రతిభ


విజేత విద్యార్థులతో విద్యాపీఠం అధ్యక్షుడు ఈశ్వరయ్య

సిద్దిపేట అర్బన్ : కరీంనగర్ విభాగ్ ఖేల్ కూద్ పోటీల్లో మండలంలోని తడ్కపల్లి విద్యారణ్య ఆవాస విద్యాలయం విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. మంచిర్యాల జిల్లాలో చొక్క రాంపూర్‌లో ఇటీవల నిర్వహించిన పోటీలలో అండర్-14 ఖో-ఖోలో బాలురు, కబడ్డీ పోటీల్లో బాలికల జట్టు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, అండర్-17లో ప్రథమ స్థానం దక్కింది. అథ్లెటిక్స్‌లో అండర్-14లో షెటిల్ సింగిల్స్‌లో నవికేతన్ (ప్రథమ), త్రికూద్‌లో బి.శ్రీనివాస్(ప్రథమ), క్యారం సింగిల్స్‌లో మోహన్ (ప్రథమ), క్యారం డబుల్స్‌లో సుధాకర్ (ప్రథమ), 400 మీటర్ల పరుగు పందెంలో రుత్విక్‌రెడ్డి (ప్రథమ), అండర్-17లో బాలుర క్యారమ్స్‌లో పి.వసంత్‌రెడ్డి (ప్రథమ), బాలికల షాట్‌పుట్‌లో కె.సావిత్రి (ప్రథమ), 400మీ, 800మీ పరుగుపందెంలో ఆర్.శిరీష (ప్రథమ) బహుమతులు వచ్చాయి. బహుమతులు సాధించిన విద్యార్థులను సరస్వతీ విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు తడ్కమడ్ల ఈశ్వరయ్య అభినందించారు.

'రేషన్' సకాలంలో అందజేయాలి

డీఎస్‌వో వెంకటేశ్వర్లు ■ సిద్దిపేటలోని షాపులో తనిఖీ


షాపులో తనిఖీ చేస్తున్న డీఎస్‌వో

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : డీలర్లు రేషన్ సరుకులను లబ్ధిదారులకు సకాలంలో అందజేయాలని డీఎస్‌వో వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం సిద్దిపేటలో రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరుకు వచ్చాక డీలర్లు షాపులను తెరిచి ఉంచాలని, నిర్ణీత గడువులోపు సరుకులు అందజేయాలని సూచించారు. 14, 15 వ తేదీల్లో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని 13వ తేదీ వరకు సరుకులు అందజేయాలని, అదే చివరి రోజని తెలిపారు.

రేకులకుంట 'మల్లన్న' హుండీ లెక్కింపు

■ మూడు నెలల వ్యవధిలో రూ.2,10,476ల ఆదాయం


మల్లన్న ఆలయంలో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

దుబ్బాక టౌన్ : నగరపంచాయతీ పరిధిలోని రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు జరిగింది. మూడు నెలల వ్యవధిలో రూ.2 లక్షల 10 వేల 476లు హుండీ ద్వారా ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ బండారి రాంచంద్రం, ఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇవి కాకుండా లెక్కింపు సందర్భంగా 12 వేల రూపాయలు చెల్లని నోట్లు వచ్చినట్లు తెలిపారు. వీటితో పాటు న్యూజిలాండ్ దేశానికి చెందిన కరెన్సీ నోట్ హుండీలో భక్తులు వేసినట్లు వారు తెలిపారు. హుండీలో భక్తులు వేసిన మిశ్రమ ఆభరణాలను తిరిగి వాటిని హుండీలోనే వేసినట్లు చెప్పారు.

ఏరియా ఇన్‌స్పెక్టర్ శివరాజ్, దుబ్బాక పోలీసులు, సిద్దిపేట కోటి లింగేశ్వరాలయం ఈవో శ్రీనివాసశర్మ ఆలయ పూజారుల సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఒగ్గు పూజారుల సంఘం అధ్యక్షుడు చెరుకూరి మల్లేశం యాదవ్, పాలకమండలి సభ్యులు కోల వెంకట స్వామిగౌడ్, దుర్గయ్య, పర్శరాములు, బిట్ల బాలయ్య, పూజారులు రాజు, పెరుగు దేవయ్య, అనిల్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర తెలంగాణ జాగృతి ప్రతినిధులు

గుర్రాలగొంది గ్రామాన్ని సందర్శించిన..



గ్రంథాలయ భవనం వద్ద జాగృతి ప్రతినిధులు

చిన్నకోడూరు : మండలంలోని గుర్రాలగొంది గ్రామంలో శుక్రవారం మహారాష్ట్ర తెలంగాణ జాగృతి ప్రతినిధులు సులిగే శ్రీనివాస్, వేణుగోపాల్ తదితరులు పర్యటించారు. గ్రామంలోని వైకుంఠ ధామం, కేసీఆర్ వాటర్ ప్లాంట్, గ్రంథాలయం వాటిని సందర్శించారు. భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని సర్పంచ్ శాతరాజుపల్లి ఆంజనేయులు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దుంపలపల్లి మల్లేశం ఉన్నారు.

ప్రజల కోసం తపాలశాఖ మెరుగైన సేవలు

మెదక్ పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ సురేశ్‌కుమార్


తిమ్మారెడ్డిపల్లిలో మాట్లాడుతున్న సురేశ్‌కుమార్

కొండపాక : సాంప్రదాయ సేవలతోపాటు సాంకేతికంగా అభివృద్ధి చెందుతూ తపాల శాఖ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుంది మెదక్ పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ బాసంగి సురేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో ఆయన మాట్లాడారు. గ్రామంలో 450 ఇండ్లకు 430 ఇండ్లకు గ్రామీణ తపాల జీవిత బీమా పాలసీ అందజేసినట్లు తెలిపారు. తిమ్మారెడ్డిపల్లిని సంపూర్ణ గ్రామీణ తపాల జీవిత బీమా గ్రామంగా ప్రకటించారు. తపాలశాఖలోని ఎస్‌బీ, ఆర్‌డీ, పీడీ, ఎస్ఎస్‌వై, అటల్ పెన్షన్, పీపీఎఫ్ పాలసీలను వివరించారు. సర్పంచ్ జ్యోతిరవీందర్ మాట్లాడుతూ.. గ్రామంలో తపాలసేవల విస్తరణకు కృషి చేస్తానన్నారు. తపాల సేవలను ఈవోపీఆర్డీ ఆనంద్‌మేరీ కొనియాడారు. ఈ సందర్భంగా ఖాతాదారులకు ఆర్‌పీఎల్ఐ బాండ్లు, పాస్ పుస్తకాలను అందజేశారు. అనంతరం తిమ్మారెడ్డిపల్లి బ్రాంచ్ పోస్టుమాస్టర్ శివకుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో సిద్దిపేట అసిస్టెంట్ సూపరింటెండెంట్ అంకిత్, మాజీ సర్పంచ్ బాలబ్రహ్మం, మెదక్ డివిజన్ కార్యాలయ సిబ్బంది నాగేశ్వర్, ద్రోణాచారి, రాజశ్రీ, కొండపాక ఎస్‌పీఎం శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి ■ పెట్రోల్ బంకుల యజమానులకు డీఎస్‌వో హెచ్చరిక


పెట్రోల్ బంక్‌లోని మరుగుదొడ్డిని పరిశీలిస్తున్న డీఎస్‌వో

సిద్దిపేట అర్బన్ : జిల్లాలో పెట్రోలు బంక్‌ల నిర్వాహకులు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని డీఎస్‌వో వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం సిద్దిపేటతోపాటు రంగధాంపల్లి, మిట్టపల్లి, నర్సాపురం ప్రాంతాల్లో ఉన్న పలు పెట్రోలు బంక్‌లను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్‌వో మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం పెట్రోలు బంక్‌ల్లో మరుగుదొడ్లు సౌకర్యాలతో పాటు ఫ్రీ ఎయిర్ చెకప్ సౌకర్యాలను వినియోగదారులకు కల్పించాలన్నారు. ఈ మేరకు పెట్రోలు బంక్‌ల్లోని మరుగుదొడ్లు, బాత్‌రూంలను స్వయంగా పరిశీలించారు. అదే విధంగా పెట్రోలు, డీజిల్ వాహనాల్లో నింపే విధానం పరిశీలించారు. వినియోగదారులను మోసం చేయకుండా వారిచ్చే నగదుకు తగిన పరిమాణంలో పెట్రోలు నింపాలన్నారు. కల్తీలకు తావులేకుండా నిర్వహణ ఉండాలన్నారు. పెట్రోలు బంక్‌లపై ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ఆయా పెట్రోలు బంకుల్లో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పలు బంకుల్లో పెట్రోలు శాంపిల్స్ తీసి పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు బాగానే ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో పెట్రోలు పంపు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చేర్యాల సురేశ్, జాయింట్ సెక్రటరీ రేఖ శ్రీధర్, ఉపాధ్యక్షుడు రాజేందర్, జనరల్ సెక్రటరీ రమేశ్, జిల్లా అధికారి యాదగిరి పాల్గొన్నారు.

ఇంజినీర్లు, ప్రజలు రేషన్ డీలర్లకు సహకరించాలి

■ రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి



దుబ్బాక, నమస్తే తెలంగాణ : రేషన్ దుకాణాల్లో డీలర్లకు ఇంజినీర్లు, ప్రజలు సహకరించాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం దుబ్బాకలో విలేకరులతో ఆయన మాట్లాడారు. రేషన్ దుకాణాల్లో ఈ పాస్ విధానంతో బియ్యం పంపిణీ చేస్తున్నందున సాంకేతిక లోపంతో డీలర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇందుకు సంబంధిత ఇంజినీర్లు సహకరించాలన్నారు. ఈ పాస్ విధానంతో ఎలాంటి అవతవకలు లేకుండా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయటం శుభపరిణామమన్నారు. గ్రామాల్లో సిగ్నల్ సమస్యలతో ఈ పాస్ యంత్రాలు మోరాయిస్తున్నాయని, బయోమెట్రిక్ మిషన్ల మరమ్మతులు చేసేందుకు రెండు మండలాలకు కలిపి నియమించిన ఇంజినీర్ సమాచారం ఇవ్వగానే సమస్య పరిష్కరించాలని, లేకపోతే తమతోపాటు ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. ఈ నెలలో 13వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేస్తామని ప్రజలు సరుకులు తీసుకెళ్లాలని సూచించారు.

నేడే చూడండి



తెలుగు వర్షన్‌లో

సంధ్య 70ఎంఎం- ఎ/సి ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.00, 6.00, 9.00PM
సాయిపూజ 70 ఎంఎం - సూరారం 11.00, 2.00, 6.00, 9.00
సినీప్లానెట్ - కొంపల్లి 10.40, 4.40 ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.50 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 4.25
సాయికృష్ణ - కరీంనగర్ సినీమ్యాక్స్ - జహీరాబాద్ గోపాలకృష్ణ - భద్రాచలం
లలిత - నిజామాబాద్ శాంతి - పాల్వంచ భవాని - కొత్తకోట
సర్వశ్రీ - ఖమ్మం పూర్ణ - కొత్తగూడెం రంగ - వనపర్తి
వెంకటేశ్వర - నల్గొండ తిరుమల - సూర్యాపేట నటరాజ్ - సిరిసిల్ల కృష్ణప్రియ - కోదాడ

హిందీ వర్షన్‌లో

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30, 2.30, 6.00, 9.15
మెట్రో 70 ఎంఎం - బహదూర్‌పుర 11.30, 2.30, 6.00, 9.00
యాకుత్‌మహల్ డీలక్స్ - యాకుత్‌పుర 12.00, 3.00, 6.30, 9.30
PVR పీవీఆర్ - పంజాగుట్ట 4.15 మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.15
PVR పీవీఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.40 Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 2.25
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 4.55 సినీటౌన్ - మియాపూర్ 2.15
M CUBE - అత్తాపూర్ 10.45,10.15 TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.00
E4 ENTERTAINMENT THROUGH KFC ENTERTAINMENTS

ఇందిరానగర్ పాఠశాలకు అటల్ థింకరింగ్ ల్యాబ్

రూ.10 లక్షలు మంజూరు చేసిన కేంద్రప్రభుత్వం

పరిశోధనలకు ఊతమివ్వనున్న ల్యాబ్‌లు

